77114

# ...శ్వనాథ గణపతిరావు

# ...గిన ఉత్తరం

...పడ్డ చిన్న పెంకుటింటిలో ఓ మూలగా వేసి ...మంచంలో వెల్లకిలా పడుకుని ఉన్నాడు ...ర్తి. పడుకున్న సత్యమూర్తి తలలో ఆలోచనలు ...రుగుతున్నాయి. ఈ ఆలోచనలు కొన్నాళ్లుగా ...బాధిస్తున్నాయి. బాధిస్తున్నాయి నలిపేస్తున్నాయి. ...ు సత్యమూర్తికి ఆలోచించడమంటే మహా ...కొన్నాళ్ల క్రితం వరకూ! ... అన్నాళ్లవరకూ ... జల్సాగా, జులాయిగా... ఎవర్నీ ...కోకుండా దేన్నీ లెక్కచేయకుండా! అసలు తన ...మనానికో అర్థం లేకుండా గడిపేసాడు. కాని!... ఈ జీవిత చరమాంకంలో అతడ్ని ఆలోచనలు ...ట్టి నలిపేస్తున్నాయి. ఒంటిలో సత్తువను పీల్చి ...పేస్తున్నాయి.

...మూర్తి మెల్లగా కళ్లువిప్పి, తల ప్రక్కకు తిప్పి గోడ మూలకుచూశాడు. అక్కడ మట్టికుండ ఉంది. ఆ కుండలో నాలుగు రోజుల క్రితం ప్రక్కింటావిడ కనికరించి పోసిన నీళ్లున్నాయి. ఆ నీళ్ల ఈ నాలుగురోజుల్లో సత్యమూర్తి సత్తువలా ఎన్ని ఆవిరై పోయాయో!...

ఒంట్లో మిగిలిఉన్న సత్తువనంతా కూడగట్టుకుని లేచి కూర్చున్నాడు సత్యమూర్తి. మంచం క్రింద కిలుం పట్టి నల్లబడిపోయిన ఇత్తడిచెంబును అందుకుని కుండలో ముంచబోయేసరికి అప్పటికే వణుకుతున్న చేతివేళ్లు పట్టుతప్పి, చెంబుజారి పోయింది. మట్టికుండ భళ్లున పిడిపోయి, అందులో నీళ్ల నేలపాలయిపోయాయి.

"గుక్కెడు నీళ్ల అందించే తోడులేక, కడివెడు నీళ్ల నేలపాలుచేసుకున్నావు!" హేళనగా అంది సత్యమూర్తి అంతరాత్మ!...

**...పులూడిపోయిన కిటికీలోనుండి వస్తున్న గాలికి ఫొటో ...టా ఇటూ ఊగుతుంది. తలపుల్లో ఆనాడు ...టిమధ్యలో దూలానికి తాడువేసి ఉరిపోసుకుని అటూ ...టా ఊగుతున్నభార్య, ఏడుస్తున్నకొడుకూ కదలాడారు.**

"వచ్చిన పాముని ఎందుకింకా చంపుతావు అంతరాత్మ"

"నువ్వు పాముకన్నా ప్రమాదమైనవాడివి కనుక...'

సత్యమూర్తి ఎప్పటిలాగే అంతరాత్మముందు తలవంచి మంచంలోకి ఒరిగిపోయాడు. ఒరిగిపోతూ గోడకు చూసి, బూజులుపట్టిన భార్య ఫొటోవైపు చూసాడు. చూసి ఉలిక్కిపడ్డాడు. ఆ ఫొటోలో ఆమె నిండుగా అందంగా, హాయిగా నవ్వుతూ ఉండేది కాని ఇప్పుడా ముఖంలోనవ్వులేదు. అందంలేదు. నిండుదనం అసలే లేదు. ఆ స్థానే దైన్యం ఉంది. అలసట ఉంది. ఆలుచిప్పల్లాంటి కళ్ల వర్షిస్తున్నాయి. మంచి ముత్యాల్లాంటి కన్నీటి బిందువులు రాలుతున్నాయి.

ఆ ఫొటో చూసిన తరువాత సత్యమూర్తి కళ్లలో నీళ్ల నిండాయి. అతని బండబారిన గుండెలోనుండి ఇన్నాళ్లకు ఆర్ద్రత నిండిన భావాలు ఉప్పొంగాయి.

"ఎందుకు అన్నపూర్ణ నన్నుచూసి... నా నిస్సహాయతను చూసి కన్నీరు కారుస్తావు. నిన్నూ నీబాగును నేను భర్తగా ఏనాడైనా చూసానా?... నిండుగా వచ్చిన నిన్ను ఆకలితోమాడ్చి ఎండు పుల్లలా చేసాను. భర్తనన్న గర్వంతో బానిసలా చూసాను. కొట్టాను. తిట్టాను. రాచిరంపాన పెట్టాను. నా సుఖాలను నీకు పంచలేదు. నాకు వచ్చిన సుఖవ్యాధులను పంచాను. నీ వ్యాధులకు నేను మందులుపోయలేదు. నేనుమాత్రం ఖరీదైన విదేశీ మందులుతాగి వళ్లు తెలియని మత్తులో తిరిగాను. అయినా ఇప్పుడు నా గొంతు ఎండి గుక్కెడు మంచి నీళ్ల గొంతులోపోసేవాళ్లు లేక బాధ పడుతుంటే నన్నుచూసి విలవిలలాడిపోతున్నావెందుకు అన్నపూర్ణ!... ఆనాడు నీ శవాన్ని చూసి కనీసం కన్నీటి బొట్టు రాల్చని నన్నుచూసి... నాలాంటి దుర్మార్గుడికోసం నీ కన్నీటిని వృథా చేయకు అన్నపూర్ణ!..."

పకపకా నవ్వు వినిపించింది సత్యమూర్తికి!

"ఎవరూ?" భయంగా అడిగాడు. కాని ఆ మాట గొంతు దాటి బయటకు రాలేదు. రాకపోయినా విరగబడి నవ్వుతున్న అంతరాత్మకు మాత్రం వినిపించింది.

"ఎవరూ అని అడుగుతున్నావు. నీ ఎదురుగా వచ్చి నవ్వగలిగే వాళ్ల ఎవరైనా ఉన్నారా?... ఉన్న నీ భార్యని, కొడుకునీ ఏనాడైనా నవ్వుకోనిచ్చావా?... నీచే మెడలోమూడు ముళ్ల వేయించుకున్న నాటినుండి మరలా తనకి తాను మెడలో ఉరితాడు బిగించుకునే వరకూ ఏనాడైనా నీ భార్య నవ్వడం నీ కళ్లతో చూసావా?... నీ కొడుకు పుట్టగానే ఏడవలేదు. అందరూ భయపడ్డారు నీవు తప్ప!... తరువాత డాక్టర్ల ప్రయత్నంవల్ల ఏడ్చాడు. పుట్టగానే ఏడ్వని నీ కొడుకు కొన్నాళ్ల క్రితం నీవు మెడపట్టి ఇంట్లోనుండి గెంటేసేవరకూ ఏడుస్తూనే ఉన్నాడు. అంత చిత్రవధకు గురిచేసిన నీవు మొన్న నీ కొడుకు రాసిన ఉత్తరం చూసి,. ఈ రోజు నీ భార్య ఫొటోచూసి విలపిస్తున్నావంటే నాకు నవ్వురాక మరేమొస్తుంది?... ఎంత అవకాశవాదివి!... ఛీ!..."

సత్యమూర్తి గట్టిగా రెండు చేతులతో తలపట్టుకుని, భగ్గున మండుతున్న కళ్లను గట్టిగా మూసుకున్నాడు. మండుతున్న కళ్లముందు, బరువెక్కిన తలలో ఆ రోజు కొడుకు రాసిన ఉత్తరం కదలాడింది.

మెల్లగా కళ్లువిప్పి, తల పక్కకి తిప్పి అద్దం పగిలి

## వెనుక కథ



ఇంతకుముందు నేను అద్దెకుండే వీధిలో ఓ వ్యక్తి దుర్వ్యసనాలకు లోనయి ఇల్లు గుల్ల చేసుకుని చివరికి తప్పు తెలుసుకొని మానసిక సంఘర్షణకు గురిఅయ్యాడు. అతని బాధను చూసిన నేను సహాయపడబోతే వీధిలో వాళ్లంతా నన్ను పిలిచి చీవాట్లు పెట్టారు. అయినా నాకు చేతనయిన సహాయం చేశాను. తరువాత ఆయన చనిపోతే, వీధిలో వాళ్లే తలాకాస్త సొమ్ము ఇచ్చి అతన్ని మట్టిలో కలిపారు. చివరి క్షణాల్లో అతను నన్ను చూసిన చూపే నా ఈ కథకు ఇన్‌స్పిరేషన్.

వైజాగ్ నేషనల్ డాక్ యార్డులో వర్క్‌మన్‌గా ఎనిమిదేళ్ల సర్వీసు, సాహిత్యంలో నాలుగేళ్ల అనుభవం. 35 కథలు పండించాను. నా శ్రీమతి నా తొలి పాఠకురాలు.

వి.గణపతిరావు, , డోర్ నెం. 1/207,
గాంధీగ్రామ్, విశాఖపట్నం – 5.


విశ్వనాథ గణపతిరావు



MCA/NTC/114 Tel

ఉన్న గోడ బీరువా వైపు చూసాడు. ఆ రోజు తను చిరాగ్గా విసిరేసిన ఉత్తరం, అందులో చిందరవందరగా పడిఉన్న బట్టలపై పడి ఉంది. మెల్లగా లేచి ఆ ఉత్తరాన్ని అందుకున్నాడు. అందుకున్న అతనిచేయి వణుకుతుంది. నిలుచున్న కాళ్లు వణుకుతున్నాయి. అందుకే మరలా మంచంమీద కూర్చుండిపోయాడు. కూర్చుంటూ ఆత్రతగా ఉత్తరంలో పదాలపై దృష్టిని సారించాడు. అందులో అక్షరాలు అలుక్కుపోయినట్లు కనిపిస్తున్నాయి. ఉత్తరం ఉన్న చేతి మండతో కళ్లు తుడుచుకుని చదువ సాగాడు.

పూజ్యులైన నాన్నగారికి నమస్కారాలు. నేను ఇప్పటికి రాసిన ఉత్తరాలలో ఒక్కదానికి కూడా మీరు



జవాబు రాయలేదు. కనీసం ఈసారైనా లేక మీకు ఏనాడైనా ఏమాత్రం కష్టం కలిగినా మీకు ఓ కొడుకున్నాడని మరచిపోకుండా ఓ కార్డుముక్క రాసిపడేస్తారన్న ఆశతో ఈ ఉత్తరం రాస్తున్నాను. మిమ్మల్ని విసిగిస్తే మీకీ ఉత్తరం చిరాకు కలిగిస్తే నన్ను క్షమించండి.

ఇట్లు మీ శ్రీకృష్ణ

ఉత్తరం చదివిన తరువాత సత్యమూర్తి కళ్లు నిండిన నీటి కుండలే అయ్యాయి. ఒక చేతితో కళ్లు తుడుచుకుంటూ మరో చేతిని దిండు క్రిందికి పోనిచ్చాడు. అక్కడ నెలరోజుల క్రితం కొన్న ఉత్తరం చేతికి తగిలింది. దానిని బయటకు తీసి చూశాడు.

ఇలా జ్ఞాపకానికొచ్చినప్పుడల్లా తీసి చూస్తూనే ఉన్నాడు.

ఎప్పటికప్పుడే కొడుక్కి ఉత్తరం రాయాలని కాని అంతరాత్మ చేసే గేలికి తల ఒగ్గి రాయలేకపోతున్నాడు. కాని ఈ రోజు ఈ క్షణాన ఎలాగైనా అంతరాత్మ నోరు నొక్కైనా ఉత్తరం రాయాలనుకుంటున్నాడు. అందుకే దిండు క్రింద కొన్నాళ్లుగా నలిగిపోతున్న ఉత్తరాన్ని తీసాడు.

బాబూ!... నామీద నీకు ప్రేమ ఉందని నాకు తెలుసు. కాని ఇప్పుడు, ఇన్నాళ్ల తరువాత ద్వేషంగా మారినా ఒక్కసారి వచ్చి కనిపించు. నీ తండ్రినిరా! ఆఖరి దశలో ఉన్నాను. ఒక్కసారి కనిపించి నా బాధను తీరుస్తావని ఆశిస్తున్నాను. లేకపోతే ఈ కట్టె ప్రాణం వదిలి వెళ్లనంటుంది. నా గతం నా మెదిలినప్పుడల్లా నా అంతరాత్మ నన్ను నలి తప్పకుండా వస్తావు కదూ?!...

ఇట్లు

అభాగ్యుడైన నీ తండ్రి సత్యమూ

... అని ఉత్తరం రాయాలనుకున్నాడు. మొదట ఎదిరించి అంతరాత్మ ముయ్యలేకపోయాడు. అతను తలపోస్తున్నది గ్ర అంతరాత్మ మరలా ఎదిరించి అడిగింది. అతని గ విషయాన్ని జ్ఞప్తికి తెచ్చి నిలదీసింది.

'నీ ఆఖరి చూపుకు కొడుకుని రమ్మని జాలిగొలిపే మాటలు పొందుపరచి ఉత్త రాయాలనుకుంటున్నావు. కానీ నీ తండ్రి కన్నుమూ సమయానికి ఒక్కరోజు ముందు ఇలాగే ఉత్తరం రా నీవేమన్నావో నీకు గుర్తుందా?... ఈయనికి ఊసుపోనట్టుంది. కొస్త జలుబు చేసినా, దగ్గు వచ్చి ఉత్తరం రాసేస్తుంటాడు. ఇక్కడ నేనేదో ఖాళీ కూర్చున్నట్లు. ఆఫీసువాళ్లు సంవత్సరానికి, ఆరునె సెలవు ఇస్తున్నట్లు గడిగడికీ రమ్మని రాసేస్తుంటాడ అని చాలా చులకనగా మాట్లాడి ఉత్తరా ముక్కలుముక్కలు చేసి విసిరి పారేసావు. అప్పటికి నీ మూడురోజులనుండి సెలవుపెట్టి తప్పతా తిరుగుతున్నావుకదూ? అటువంటి నీవు ఇప్పుడు నీ రకూ వచ్చేసరికి ప్లేటు ఫిరాయిస్తున్నావా?... తండ్రికొక న్యాయం నీకొక న్యాయమూనా?.... ఏ మనిషివి... ఛీ! ఛీ! నిన్ను మనిషిగా పోల్చితే మానవాళికే తీరనిముప్పు! నిన్ను రాక్షసుడిగానే గుర్తించాలి.'

సత్యమూర్తికి తల క్రిందకు కృంగిపోయింది. ఖాళీ ఉత్తరాన్ని దిండుక్రింద మరలా పెట్టేసాడు. అలాగే మరలా మంచంలోకి ఒరిగిపోయాడు. ఇప్పుడు మాటిగా భార్య ఫొటో కనిపిస్తుంది. ఆమె ముఖంలో అదే

అవే కన్నీళ్లు..
...ఫులూడిపోయిన కిటికీలోంచి వస్తున్న గాలికి ...టూ ఇటూ ఊగుతుంది. తలపుల్లో ఆనాటి ...్యలో దూలానికి తాడువేసి ఉరిపోసుకుని ...టూ ఊగుతున్న భార్య, ఆమె కాళ్ల పట్టుకుని ... అమ్మా'' అంటూ ఏడుస్తున్న కొడుకూ ...రు.

** ** **

... తాపుతన్నాడు కొడుకుని సత్యమూర్తి. అల్లంత ఎగిరెళ్లి గోడ బీరువా దగ్గర పడ్డాడు శ్రీకృష్ణ. ...ఏడుస్తూ వచ్చి అడ్డుకుంది అన్నపూర్ణ.

...సినెందుకిలా కొడుతున్నారు?... ఉద్యోగం ... వీడుమాత్రం ఏం చేస్తాడు!::'' రుద్ధ ...గ అంది నిలువునా వణికిపోతూ!...

...్యమూర్తి ఎరుపెక్కిన కళ్లతో చూస్తున్నాడు. ...డేమో అటూ ఇటూ ఊగిపోతున్నాడు. అతని ...రమ్ము సీసా ఉంది.

...గితాలు పట్టుకుని తిరిగితే కలక్టరుద్యోగం వ...మకున్నాడా?... ఉద్యోగం వచ్చేవరకూ కాగితం ...మ్మ పనైనా చేయాలి. మూడు పూట్లా తినేసి ...ద బలాదూర్ తిరిగితే ఊరుకునేది లేదు...''

...ర్త మాటలకు ఆశ్చర్యపోయింది అన్నపూర్ణ. ...నుపూట్లా భోజనమా? అలా ఈ అన్నపూర్ణ ...గో తిని చాన్నాళ్లయిందే!...

...పోరా అవతలికి పో! ఇంకా ఆ మూల ...న్నావేం?...'' తల్లి దగ్గరనుండి కాస్త జరిగి తల ...వి కూర్చుండిపోయిన శ్రీకృష్ణవైపు కొరకొరా ...డు సత్యమూర్తి.

...కృష్ణ మెల్లగా లేచి తల వంచుకుని బయటకు ... సత్యమూర్తి ముందుకు వచ్చాడు. మెడమీద ...పి అవతలికి తోసేసాడు సత్యమూర్తి. శ్రీకృష్ణ ... అవతలపడగానే దభాలున తలుపేసేసాడు.

...బాబూ! కృష్ణా'' అంటూ ముందుకొచ్చిన ...మ చాచి చెంపమీద కొట్టాడు. కళ్లు తిరిగి నేలమీద ...గా కూలిపోయింది. అన్నపూర్ణ స్పృహ కోల్పోయింది.

మరలా స్పృహ వచ్చి కళ్లు తెరిచేసరికి అక్కడే నేలమీద పడి ఉంది ఆమె. ఎదురుగా కూర్చుని సీసాలోమద్యం గ్లాసులోకి వంచుకుని గడగడా తాగుతున్నాడు సత్యమూర్తి. మనిషి రక్తాన్ని తాగుతున్న రాక్షసుడిలా కనిపించాడు అన్నపూర్ణకు. మెల్లగా లేచి నిలుచుంది ఆమె.

''కన్న కొడుకని కూడా చూడకుండా గొడ్డుని బాదినట్టు బాదావు. నీవు మనిషివికావు. రాక్షసుడివి'' అంది కోపంగా!...

''నోరుముయ్! నోటికొచ్చినట్లు వాగకు, వాడు నాకే పుట్టాడని గేరంటీ ఏమిటి?...''

అంతే!... అన్నపూర్ణ స్థంభించిపోయినట్లు ఆగిపోయింది.

భర్త ఎన్నిరోజులు తిండి పెట్టకుండా పస్తులు పెట్టినా, తాగొచ్చి తిట్టినా, కొట్టినా మరెన్నో రకాలుగా బాధలుపెట్టినా ఏనాడూ ఇటువంటి మాట పడని అన్నపూర్ణకు ఈరోజు... ఇంత ఘోరమైన తన శీలాన్ని మలినపరచే మాట పడినందుకు ఆమె సర్వేంద్రియాలూ స్థంభించిపోయినట్లుగాక మరేమవుతుంది. అందుకే ఆ మాట ఆమె గుండెకు తుపాకి గుండులా తగిలింది.

అందుకే!... ఆరోజే సత్యమూర్తి బయటకు వెళ్లగానే ఇంటి నడిబొడ్డులో దూలానికి ఉరిపోసుకుని చనిపోయింది.

అది తెలిసి పరుగున వచ్చిన శ్రీకృష్ణ హృదయవిదారకంగా ఏడ్చాడు.

అది చూసిన సత్యమూర్తి పీడ విరగడయిందని, తనకి తాను మందుపార్టీ చేసుకున్నాడు.

** ** **

సత్యమూర్తికి కళ్లు బైర్లు కమ్మాయి. మంచంలోనైలకిలా పడుకున్న అతను కనీసం ప్రక్కకి వ త్తిగిల్లలేకపోతున్నాడు. అతని తలలో గతం, వర్తమానం, భవిష్యత్తులో జరిగే సంఘటనలు సుడులు తిరుగుతున్నాయి.



## వేట

హడావుడిగా పరుగెత్తి వచ్చాడు
పోలీస్ స్టేషన్‌లోకి ఓ వ్యక్తి—
''ఇన్‌స్పెక్టర్‌గారూ.
తొందరగా నన్ను అరెస్టు చేయండి.
మా ఆవిడపై తుపాకీ
వుపయోగించా'' ఆయాసంగా
రొప్పుతూ చెప్పాడు.
''చచ్చిపోయిందా?'' ఆత్రంగా
అడిగాడు.
''లేదు. గురితప్పింది. కానీ
తుపాకీని చేజిక్కించుకుని నా
వెంటపడింది'' భోరుమన్నాడు.

—జి. వెంకట్ (నిజామాబాద్)

గతం... ఆ సంఘటనలు ఇప్పటివరకూ తనని మానసికంగా నలిపేస్తూ శారీరకంగా కృంగదీసేసింది.

వర్తమానం... శారీరకంగా కదలలేని పరిస్థితికి వచ్చింది.

భవిష్యత్తు... ఇంకేం భవిష్యత్తు... కొద్ది నిమిషాలవరకే ఉంది.

... ఇటువంటి స్థితిలో చివరి కోరికగా ఎప్పటి కోరికే కోరుకుంటున్నాడు సత్యమూర్తి. ఒక్కసారి కొడుకుని చూడాలి. ఈ కోరిక తీరదని తెలిసినా కోరుకోవడమే తప్ప మరేమీ చెయ్యలేని పరిస్థితిలో ఉన్న సత్యమూర్తి అదే చెయ్యగలుగుతున్నాడు... ఇదైనా మరింకెంతసేపు?... కొద్దినిమిషాలుమాత్రమే!... ఆ కొద్ది నిమిషాలలో... ఆఖరి నిమిషంలోనైనా... కనీసం ఆఖరి సెకండులోనైనా ఒక్కసారి కనిపిస్తే... ఈ జన్మకిది చాలు...

''బాబూ!... ఒక్కసారి రారా!... నా చివరిచూపుకు చివరిసారిగా కనిపించరా!...''

''నాన్నా!... ఏమిటి నాన్నా!... ఇలా అయిపోయారేమిటి నాన్నా!...''

''బాబూ వచ్చావా? చాలురా! నిన్నొక్కసారి చూసేసాను. ఇక నేను కన్నుమూసేసినా...''

''అంత మాటనకండి నాన్న! అసలు ఇన్నాళ్లా నాకు ఉత్తరమైనా రాయకుండా ఎలా ఉన్నారు నాన్నా... మీ కొడుకు చనిపోయాడనుకున్నారా?...''


''బాబూ అలా మాట్లాడకురా! నీవునిండు నూరేళ్లు చల్లగా ఉండాలిరా!''

''అసలు ఇన్నాళ్లు ఇటువంటి అనారోగ్య పరిస్థితిలో ఉండి నాకు ఎందుకు ఉత్తరం రాయలేదు నాన్నా?...''

''ఎలా రాస్తానురా... నన్ను రాయనివ్వలేదు...''

...స్ట్ మేన్

RaviShankaR





ఆకలి

"ఏనభైఏళ్ళ ముసలోళ్ళు మరణిస్తే దాన్ని ఆకలిచావుగా చిత్రిస్తున్నారు మీ పత్రికలవాళ్లు" మండిపడ్డాడు మంత్రి.

"అంటే ముసలోళ్లకు ఆకలుండదా?" అడిగాడు విలేకరి.

—పి.వి. రమణకుమార్
(చిలకలూరి పేట)

"ఎవరు?"

"నా అంత.."

సత్యమూర్తి మాట ఆగిపోయింది. కళ్లు శాశ్వతంగా మూతలుపడిపోయాయి. ఊహల్లోనే ఊపిరి విడిచా డు.

తెల్లవారుజామున ప్రక్కింటావిడ వచ్చి చూసింది. ఇరుగుపొరుగువాళ్ళు వచ్చి సత్యమూర్తి మంచం ప్రక్కనే పడిఉన్న కొడుకు రాసిన ఉత్తరంలో అడ్రసునుబట్టి టెలిగ్రామ్ ఇచ్చారు. టెలిగ్రామ్ అందిన వెంటనే వచ్చాడు. వచ్చినది కొడుకు శ్రీకృష్ణ కాదు. అతని స్నేహితుడు రాజేంద్ర. వస్తూనే చెప్పాడు.

"నేను శ్రీకృష్ణ స్నేహితుడ్ని. వాడు మా ఇంటిలోనే మొన్నటివరకూ ఉండేవాడు. వాడి ప్రవర్తనలో మార్పు కనిపించి మా నాన్నగారు వెళ్లిపొమ్మన్నారు. వెంటనే వెళ్లిపోయాడు. ఈ టెలిగ్రామ్ మా ఇంటికి రాగానే నేను తీసుకెళ్లి వాడికి చూపించాను. చించి పారేయమన్నాడు. తండ్రంటే ఒకనాడు ప్రాణ సమానంగా మాట్లాడేవాడు. ఈనాడు అలా అనేసరికి నాకు బాధనిపించింది. "తప్పురా అలా అనకూడదు" అన్నాను. కానీ వాడు వినిపించుకోలేదు. ఆప్యాయతలు, అనురాగాలను నా మనసులో ఏనాడో సమాధి చేసేసుకున్నానన్నాడు. వాడిప్పుడు అక్రమ సంపాదనతో దర్జాగా ఉన్నాడు. వాడేదో దొంగల ముఠాతో సంబంధం పెట్టుకున్నాడని నా స్నేహితుడొకడు చెప్పాడు..."

"మరి నువ్వెందుకిక్కడికి వచ్చినట్టు బాబూ!" పక్కింటి శ్రీనివాస్‌గారు అడిగారు.

"మీరిచ్చిన టెలిగ్రామ్‌లో ఇతనికి సీరియస్‌గా ఉందని ఇచ్చారుకదా. కనీసం వాడి తరపున నేనైనా వచ్చి సహాయపడదామని వచ్చాను. కానీ నేనొచ్చేసరికి అంతా అయిపోయింది" అన్నాడు రాజేంద్ర. అతని గొంతు గద్గదమైంది. కళ్లు చెమ్మగిల్లాయి.

"సరే ఇక జరగాల్సింది చూడండి" ఎవరో అన్నారు. అక్కడికి చేరిన వాళ్లలో ఓ నలుగురు సత్యమూర్తిని మంచంమీదనుండి క్రిందకి దించుతుంటే దిండు జరిగి దాని క్రిందనుండి ఉత్తరం జారి క్రింద పడింది. అది తీసి చూశాడు రాజేంద్ర. దానిపై ఏమీ రాసిలేదు. బాగా నలిగిపోయి ఉంది. ఆ ఉత్తరాన్ని చూస్తూ "పాపం ఈ తండ్రి కొడుక్కి ఉత్తరం రాయాలని ఎన్నాళ్లుగా అనుకుంటున్నాడ రాసి ఉంటే ఎంత బాగుణ్ణు" అని అనుకున్నాడు. కళ్లవెంట కన్నీరు ధారగా కారి ఆ ఉత్తరాన్ని తడిపేసి

** ** **

మరుసటిరోజు రాజేంద్ర వెళ్లిపోతుంటే ప్రక్కి శ్రీనివాస్‌గారు తన స్కూటర్‌పైన రైల్వేస్టేషన్ రకూ డ్రాప్ చేసారు. అక్కడ స్కూటర్ దిగుత అసలువిషయం చెప్పాడు రాజేంద్ర.

"నిన్న నేను శ్రీకృష్ణ గురించి చెప్పినదం అబద్ధమండి!..."

టక్కున స్కూటర్ ఆపేసి ఆశ్చర్యం రాజేంద్రవైపు చూశారు శ్రీనివాస్‌గారు. "ఏమి బాబూ! నీవు చెపుతున్నది?..." అన్నారు.

"అవునండి! నిన్న మీ అందరిమధ్య నిజాా ఎందుకో చెప్పలేకపోయాను. నా స్నేహితుడు శ్రీకృ వారం రోజుల క్రితమే కడుపునొప్పివచ్చి చనిపోయాడు పాపం! చనిపోయేముందు కూడా తండ్రినే తలచా డు.. ఆ మరుసటిరోజే వాడు పడుకునే మంచం తీస్తుంటే తలగడ క్రింత ఈ ఉత్తరం నాకు దొరికింది...' అంటూ ఫాంటు జేబులో ఉన్న ఆ ఉత్తరం తీసి చూపించాడు... దానిలో ఇలా రాసి ఉంది....

"నాన్నా ఎదురుచూస్తున్న మీ దగ్గరనుండి పిలుపు రాలేదు. కాని ఎదురుచూడని అమ్మ దగ్గరనుండొచ్చింది. బహుశా మీ దగ్గరనుండి ఎప్పటికీ రాదనుకుందేమో అమ్మ! అందుకే తన దగ్గరకు తీసుకుపోతుంది" అని! *

